జక్కలొద్ది పోరాటం.. నిరుపేదలందరి పోరాటం

వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్

- దాడులు, కేసులకు భయపడేది లేదు: సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్‌లో 42 రోజులుగా జరుగుతున్న పోరాటం కేవలం ఇక్కడిదే కాదని.. రాష్ట్రంలోని పేదలందరి ఇండ్ల స్థలాల సాధన పోరాటమని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. రంగశాయిపేట ప్రాంతంలోని జక్కలొద్ది గుడిసెవాసులను మంగళవారం వారు కలిశారు. గుడిసెల కూల్చివేత.. అరెస్టులపై మహిళలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పోలీసుల దాడిలో గాయపడిన వారిని పరామర్శించి.. సీపీఐ(ఎం) అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం సీపీఐ(ఎం) రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన జరిగిన భూపోరాట సభలో వెంకట్ మాట్లాడారు. జక్కలొద్దిలో 42 రోజులుగా చేస్తున్న పోరాటం.. రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లులేని పేదలు కలిసి నడుపుతున్న ఐక్య భూపోరాటం అని చెప్పారు.

నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, బాంచన్ అన్న బక్కోళ్ల చేత బంధూకు చేతబట్టించి భూస్వాములను, నైజాం నవాబును తరిమికొట్టిందని చెప్పారు. ఈ పోరాటం ఓరుగల్లు జిల్లా కేంద్రంగా సాగిందని, అదే వారసత్వంతో నేడు వరంగల్‌లో ఇండ్లస్థలాల కోసం అనేక దఫాలుగా పోరాటం సాగుతోందని అన్నారు. వేలాది మంది నిరుపేదలు ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పోరాటంలో వెనకడుగు వేయకుండా ప్రభుత్వం మెడలు వంచి ఇండ్ల స్థలాలు, ఇండ్లు సాధించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య మాట్లాడుతూ.. నెలల తరబడి భూమిని అంటిపెట్టుకుని ఉన్న పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడి భూమిలో కోర్టుకి ఇచ్చిన 10 ఎకరాలు పోను మిగతా 40 ఎకరాలను పేద ప్రజలకు ఇవ్వాలని, లేకుంటే ఆ 10 ఎకరాలను కూడా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇండ్ల స్థలాలు లేని పేదలకు పట్టాలు ఇవ్వకుండా కొందరు కుట్ర చేస్తున్నారని, ఆ కుట్రలను ప్రజాపోరాటాల ద్వారా భగ్నం చేస్తామని అన్నారు. ఎంత మందిపై కేసులు పెట్టినా, దాడులు చేసినా భూమిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పేదలకు ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సభలో సీపీఐ(ఎం) నాయకులు అరూరి కుమార్, ఓదేలు, రమేష్, ప్రశాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

- జాగ్రత్తలు తీసుకోవాలి: రాష్ట్ర వైద్యారోగ్యశాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో, రాష్ట్రంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కోరింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ జి.శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. కోవిడ్ కేసుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రజలు వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకోవడంతో పాటు ఫేస్ మాస్కులు ధరించటం, భౌతిక దూరాన్ని పాటించడం కూడా ముఖ్యమని తెలిపారు. పదేండ్లలోపు చిన్నారులు, 60 ఏండ్ల పైబడ్డ వారు తప్పనిసరైతే తప్ప బయటికి వెళ్లవద్దని, కోవిడ్ బారిన పడేందుకు ఎక్కువగా అవకాశమున్న 20 ఏండ్ల నుంచి 50 ఏండ్లలోపు వారు పనికోసం బయటికి వెళ్లినప్పుడు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బయటికి వెళ్లే ప్రతి ఒక్కరు ఫేస్ మాస్కులు ఉపయోగించాలనీ, ఆరడుగుల భౌతిక దూరాన్ని పాటించాలని కోరారు.

2న ఆర్టీసీ కార్మికుల చలో లేబర్ కమిషనర్ ఆఫీస్

- రాష్ట్రవ్యాప్తంగా తరలిరండి
- 6న సీసీఎస్ పరిరక్షణదినం
- డిమాండ్ బ్యాడ్జీలతో నిరసనలు :

టీఎస్ఆర్టీసీ జేఏసీ భవిష్యత్ కార్యాచరణ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీలో కార్మిక సంఘ కార్యకలాపాలను అనుమతించాలని డిమాండ్ చేస్తూ జులై 12వ తేదీ చలో లేబర్ కమిషనర్ ఆఫీస్ ఆందోళన నిర్వహిస్తున్నట్టు టీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ తెలిపింది. దీనికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల నుంచి ఆర్టీసీ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే జులై 6వ తేదీ సీసీఎస్ పరిరక్షణ దినం పాటిస్తూ, కార్మికులంతా డిమాండ్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని చెప్పారు. జేఏసీ సమావేశం చైర్మెన్ కే రాజిరెడ్డి అధ్యక్షతన మంగళవారంనాడిక్కడి ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీసులో జరిగింది. కన్వీనర్ వీఎస్ రావు, జేఏసీ నాయకులు స్వాములయ్య, రవీందర్, బుద్ధ విశాల్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు హాజర య్యారు. సీసీఎస్ రక్షణ, షేర్ హోల్డర్ల హక్కుల సంరక్షణకు కమీషనర్ ఆఫ్ సోసైటీస్‌కీ, యాజమాన్యానికి పలు మార్లు విజ్ఞాపన పత్రాలు ఇచ్చామని వారు తెలిపారు. అలాగే ఆర్టీసీలో చట్ట ప్రకారం కార్మిక సంఘాల కార్యక్రమాలకు అనుమతించడంలేదనీ, దాన్ని పరిష్కరించాలని కోరుతూ కూడా లేబర్ కమీషనర్‌కు చాలాసార్లు వినతిపత్రాలు ఇచ్చామని వివిరించారు. ఈ సమస్యల పరిష్కారంకోసం కమీషనర్ ఆఫ్ సోసైటీస్ కానీ, లేబర్ కమీషనర్ కానీ ఎలాంటి ప్రయత్నం చేయలేదని స్పష్టం చేశారు. అందువల్లే జేఏసీ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించామన్నారు. 12న జరిగే చలో లేబర్ కమిషనర్ ఆఫీస్ ఆందోళనలకు అన్ని డిపోల నుంచి కార్మికులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ప్రతిఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలి

- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతిఒక్కరూ యోగను తమ నిత్యజీవితంలో భాగంగా అలవాటు చేసుకోవాలని ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు సూచించారు. యోగ కులమతాల కతీతంగా అందరికీ ఆచరణ యోగ్యమైనదన్నారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యోగా అత్యంత ప్రాచీనమైనదన్నారు. ప్రపంచదేశాల్లో శాంతి దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా ఆరోగ్యంగా ఉండాలంటే యోగా తప్పనిసరిగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీమంత్రి ఈటల రాజేందర్, బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్‌రావు, ఇంద్రసేనారెడ్డి, షట్లర్ పీవీ సింధు, సినీ నటుడు అడివి శేషు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ

- వ్యవసాయ కమిషనర్‌కు అగ్రిడాక్టర్స్ సంఘం కృతజ్ఞతలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వ్యవసాయ శాఖలోని ఉద్యోగుల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న కమిషనర్ రఘునందన్‌రావుకు తెలంగాణ అగ్రిడాక్టర్స్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కె రాములు, అధ్యక్ష, కార్యదర్శులు రాజారత్నం, తిరుపతి బృందం కృతజ్ఞతలు తెలిపారు ఈమేరకు మంగళవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో వారు కమిషనర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఏడాది క్రితం కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన ప్రభుత్వ పరంగా రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. వ్యవసాయ అధికారులకు రవాణా సౌకర్యం కల్పించడంలో శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. కార్యాలయానికి మరమ్మతులు చేసి, కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారని పేర్కొన్నారు. రిటైర్డు ఉద్యోగులకు మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించేలా చర్యలు చేపట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో పత్రికల్లో ఆయనపై నిందారోపణలు చేస్తు వచ్చిన కొన్ని వార్తలు బాధ కలిగిస్తున్నాయని తెలిపారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి భద్రత పెంపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కు రాష్ట్ర పోలీసు శాఖ భద్రతను పెంచింది. 1+5 (కానిస్టేబుళ్లతో రోప్ పార్టీ ఏర్పాటు చేయడంతో పాటు వారి కోసం అదనంగా ఎస్కార్ట్ వాహనాన్ని పోలీసులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పరిధిలో మరింత అప్రమత్తంగా వ్యవహరించేందుకు భద్రత పెంచాలని ఇంటలిజెన్స్ సూచించినట్టు తెలిసింది. కరీంనగర్ లో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బండి సంజయ్ కు ముప్పు ఉన్నట్టు ఇంటలిజెన్స్ నివేదిక ఇచ్చింది.

ఫామ్ నెం. యుఆర్‌సి-2

వార్డర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (డి) మరియు కంపెనీస్ (అథారిటీ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)ను అనుసరించి కంపెనీల చట్టం, 2013 యొక్క వార్డర్ XXI యొక్క పార్ట్ I క్రింద భాగస్వామ్య సంస్థ అయినటువంటి "మెసర్స్ రిడ్లమాన్ వెంచర్స్ ఎల్ఎలపి" నాలా పేరుకు సంబంధించి రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్ వారికి దరఖాస్తు చేయాలని యోచిస్తున్నది.

2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి: " వాణిజ్య నిర్వహణలో భాగంగా రియల్ ఎస్టేట్ మరియు సంబంధిత కార్యకలాపాల్లో పాల్గొనడం".

3) ప్రతిపాదిత బ్రాంచ్ మెమొరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌ను దిగువ కార్యాలయ చిరునామాలో నమోదీ చేసుకోవచ్చును. ఆఫీసు చిరునామా : ఫ్లాట్ నెం.202, ఫ్లాట్ నెం.29,30, 34, ఓక్‌వుడ్ అపార్ట్‌మెంట్, నందగిరి హిల్స్, జుబ్లీహిల్స్, హైదరాబాద్-500 033, తెలంగాణ.

4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి ఇరవై ఒకటి (21) రోజుల్లోపు రిజిస్ట్రార్ ఎల్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ఫ్లాట్ నెం.6,7, 8, సెక్టర్ 5, ఐఎంటి, మానేసర్, గుర్గావ్ జిల్లా (హర్యానా), పిన్ కోడ్: 122050 చిరునామాకు లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితో పాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో సంప్రదించి ఒక కాపీని అందజేయాలి.

దరఖాస్తుదారుల యొక్క పేరు/పేర్లు:
1) ఇన్నోపార్క్స్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్
2) శ్రీ శ్రీరామ్ రెడ్డి వంగా

TSIIC EMPLOYEES HOUSE BUILDING MUTUALLY AIDED CO-OPERATIVE SOCIETY LTD., HYDERABAD. TELANGANA STATE

Regd No TS/DCO/Hyd/MACS/2017/09 - Housing
Regd. Office H.No. 6-4-481/10/A/1, 1st Floor,Krishna Nagar Colony, Opp. Gandhi Hospital, Musheerabad, Hyderabad - 500 080.

ELECTION NOTICE

TSIIC EHBMAC SOCIETY LIMITED, HYDERABAD
(REGD No.TS/DCO/HYD/MACS/2017/09-HOUSING)

Detailed Programme — Date :18-06-2022

DATE	TIME	PROGRAMME	PLACE/Address
16-07-2022	11.00 am to 3.00 pm	Receipt of Nominations	H.No.6-4-481/10/A/1, 1st Floor, Krishna Nagar Colony, Opp. Gandhi Hospital, Musheerabad, Hyderabad-80
18-07-2022	11.00 am to 3.00 pm	Scrutiny of Nominations	-do -
19-07-2022	11.00 am to 3.00 pm	Withdrawal of nominations	-do-
20-07-2022	After 5.00 pm	Publication of Final List of valid nominations and allotment of symbols	-do-
23-07-2022	10.00 am to 3.00 pm	Polling	-do-
23-07-2022	After 3.30 pm	Counting and declaration of results	-do-
23-07-2022	From 8.00 pm	Elections of Office Bearers	-do-

Sd/-
Election Officer

SHESHADRI INDUSTRIES LIMITED CIN: L17291TG2009PLC064849
Registered Office: 6th Floor, Surya Towers, 105, S.P.Road, Secunderabad - 500003
Phone: 91-40-27815135 Website: www.sheshadri.in, Email: info@sheshadri.in

ఇందుమూలంగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ('ఎంసిఏ సర్క్యులర్స్') ద్వారా జారీచేసిన జనరల్ సర్క్యులర్స్ నెం.14/2020 తేది.8ఏప్రిల్, 2020, నెం.17/2020 తేది.13ఏప్రిల్, 2020, నెం.22/2020 తేది.15 జూన్, 2020, నెం.33/2020 తేది.28సెప్టెంబర్, 2020, నెం.39/2020 తేది.31 డిసెంబర్, 2020, నెం.10/2021 తేది.23 జూన్, 2021 మరియు నెం.20/2021 తేది.8 డిసెంబర్, 2021తో చదవగల (ప్రస్తుతం అమలులోవున్న మరియు సమయానుసారంగా సవరించినట్లు ఏవేని చట్టబద్ధమైన మార్పు(లు) లేదా అందులోని రీ-ఎన్‌అక్టమెంట్‌తోకలిపి) దానిక్రింద జారీచేసిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ &అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్స్ 20 మరియు రూల్22 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ రెగ్యులేషన్స్) రూల్స్, 2015 ('లిస్టింగ్ రెగ్యులేషన్స్') మరియు చట్టం, రూల్స్, సర్క్యులేషన్స్ మరియు నోటిఫికేషన్స్ యొక్క ఇతర ఇతర వర్తించు నియమాలతో చదవగల కంపెనీల చట్టం, 2013 ('ది అక్ట్') లోని సెక్షన్స్ 108 &110ను అనుసరించి సూర్యవంశీ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ యొక్క సభ్యులకు ప్రకటన ఇవ్వడమేమనగా ఈ నోటీసులో పేర్కొన్న తీర్మానాలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ ('ఇ-ఓటింగ్') ద్వారా మాత్రమే ఆమోదించుటకు కంపెనీ యొక్క సభ్యులచే పరిగణలోకి తీసుకొనుటకు ప్రతిపాదించబడ్డాయి.

క్రమ సం	పోస్టల్ బ్యాలెట్ ద్వారా వాటాదారుల ఆమోదం కోరుతూ తీర్మానం
1	ఎవరైనా ఇతర బాడీ కార్పొరేట్ లేదా వ్యక్తికి రుణానికి సంబంధించి ఏదేని గ్యారంటీ ఇవ్వటకు లేదా సెక్యూరిటీ ఏర్పాటుకు

ఎంసిఏ సర్క్యులర్స్ అవసరాలకు అనుగుణంగా, పోస్టల్ బ్యాలెట్ ఫారాలు మరియు ఫ్రీ-పెయిడ్ బిజినెస్ ఎన్‌వలప్‌లతోసహా పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క హార్డు కాపీని ఈ పోస్టల్ బ్యాలెట్ కోసం సభ్యులకు పంపబడదు.

సభ్యులు గమనించాల్సిందేమనగా పోస్టల్ బ్యాలెట్ నోటీసును కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.sheshadri.in పై, బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com మరియు ఆర్‌టిఎ వెబ్‌సైట్: www.kfintech.com పై అందుబాటులో ఉన్నాయి.

శుక్రవారం, 10 జూన్, 2022 కటాఫ్ తేది నాటికి సభ్యుల రిజిస్టర్‌లో పేర్లు కనిపిస్తున్న అట్టి సభ్యులు, ఈ నోటీసులో పేర్కొనబడిన తీర్మానాలపై ఓటువేయుటకు అధికారం ఉంటుంది.

కంపెనీ దీని సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని కల్పించుటకు కెఫిన్ టెక్నాలొజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (కెఫిన్‌టెక్) యొక్క సేవలను నియమించింది. రిమోట్ ఇ-ఓటింగ్ వసతికి లింక్: https://evoting.kfintech.com వద్ద అందుబాటులో ఉంది మరియు ఆదివారం, 22 జూన్, 2022న ఉ.09.00 గం.లకు ప్రారంభమగును మరియు గురువారం, 21 జూలై, 2022న సా.5.00గం.లకు ముగియును. ఆ తరువాత ఓటింగ్ కొరకు కెఫిన్‌టెక్ ద్వారా ఇ-ఓటింగ్ మాడ్యూల్ డిసబుల్ చేయబడును.

పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితాలు 23 జూలై, 2022న లేదా ముందుగా ప్రకటించబడతాయి. ప్రస్క్రుటినైజర్ యొక్క రిపోర్టుతోసహా సరళ ఫలితాలు బిఎస్ఇకి తెలియజేయబడును మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suryavanshi.com పై, కెఫిన్ టెక్నాలొజీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: www.evoting.kfintech.com పై కూడా అప్‌లోడ్ చేయబడును.

ఏవేని విచారణల విషయంలో, సభ్యులు వాటిని einward.ris@kfintech.com కు ఇమెయిల్ ద్వారా తెలియజేయవచ్చును

బోర్డు ఉత్తర్వుల మేరకు
Sheshadri Industries Limited
సం/-
జితేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 21-06-2022

DEBTS RECOVERY TRIBUNAL – 1
3rd FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD

O.A.NO. 263 OF 2020

Between:
State Bank of India
Stressed Assets Management Branch-II (SAMB-II),
First Floor, TSRTC Bustand Complex, Kachiguda, Hyderabad
Rep: by its Asst. General Manager. ...APPLICANT
AND
M/s.Blueridge Marine Exports Private Limited And others. ...DEFENDANTS

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED

To
D1 M/s.Blueridge Marine Exports Private Limited,
Rep: By its Directors-the Defendants 2 and 3 herein. D.No.8-2-268/1/A/8, Road No.3, Banjara Hills, Hyderabad – 500 034. & Flat No.402, Kamala Residency,Opp: Heritage Super Market, Opp: SBI, Srinagar Colony Branch, Hyderabad – 500 073.
D2 SriKanneganti Charan Tej, s/o.Sri.K.Ramakrishna, aged about 32 years, Occupation: Business & Director of 1st Defendant Company,Flat No.306, Mount Meru Apartment, Road No.5, Banjara Hills, Hyderabad – 500 034.
D3 Smt.Kanneganti Vimala Devi, w/o.Sri.K.Ramakrishna, aged about 54 years, Occupation: Business & Director of the 1st Defendant Company. Flat No.306, Mount Meru Apartment, Road No.5, Banjara Hills, Hyderabad – 500 034 & Flat No.301, Sri Sai Balaji Nivas, Plot No.75 to 77, Rajeev Nagar, Moti Nagar, Hyderabad – 500 045.

Take notice that the Applicant has instituted the above application under Section 19 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 against the above named Defendants for recovery of a sum of Rs.21,93,21,793.68/- (Rupees Twenty One Crores Ninety Three Lakhs Twenty One Thousand Seven hundred and Ninety Three and Sixty Eight Paisa only) together with current and future interest, costs and for other reliefs.
The above mentioned Defendants are therefore hereby directed to appear before this Tribunal in person or through an Advocate or duly authorized agent, in support of his defense to show cause on 24.06.2022 at 10.30 AM, as to why reliefs prayed for should not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 21st day of June, 2022.

REGISTRAR
Debts Recovery Tribunal – 1
3rd Floor, Triveni Complex, Abids, Hyderabad.

SURYAVANSHI SPINNING MILLS LIMITED
E-mail I.D: info@suryavanshi.com; Website: www.suryavanshi.com
CIN No.:- L14220TG1978PLC002390
Regd. office : 6th Floor, Surya Towers, 105, S.P. Road, Secunderabad - 500003 Phone: 91-40-27843333

ఇందుమూలంగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ('ఎంసిఏ సర్క్యులర్స్') ద్వారా జారీచేసిన జనరల్ సర్క్యులర్స్ నెం.14/2020 తేది.8ఏప్రిల్, 2020, నెం.17/2020 తేది.13ఏప్రిల్, 2020, నెం.22/2020 తేది.15 జూన్, 2020, నెం.33/2020 తేది.28సెప్టెంబర్, 2020, నెం.39/2020 తేది.31 డిసెంబర్, 2020, నెం.10/2021 తేది.23 జూన్, 2021 మరియు నెం.20/2021 తేది.8 డిసెంబర్, 2021తో చదవగల (ప్రస్తుతం అమలులోవున్న మరియు సమయానుసారంగా సవరించినట్లు ఏవేని చట్టబద్ధమైన మార్పు(లు) లేదా అందులోని రీ-ఎన్‌అక్టమెంట్‌తోకలిపి) దానిక్రింద జారీచేసిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ &అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్స్ 20 & రూల్ 22 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ('లిస్టింగ్ రెగ్యులేషన్స్') మరియు చట్టం, రూల్స్, సర్క్యులేషన్స్ మరియు నోటిఫికేషన్స్ యొక్క ఇతర ఇతర వర్తించు నియమాలతో చదవగల కంపెనీల చట్టం, 2013 ('ది అక్ట్') లోని సెక్షన్స్ 108 &110ను అనుసరించి సూర్యవంశీ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ యొక్క సభ్యులకు ప్రకటన ఇవ్వడమేమనగా ఈ నోటీసులో పేర్కొన్న తీర్మానాలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ ('ఇ-ఓటింగ్') ద్వారా మాత్రమే ఆమోదించుటకు కంపెనీ యొక్క సభ్యులచే పరిగణలోకి తీసుకొనుటకు ప్రతిపాదించబడ్డాయి.

క్రమ సం	పోస్టల్ బ్యాలెట్ ద్వారా వాటాదారుల ఆమోదం కోరుతూ తీర్మానం
1	ఎవరైనా ఇతర బాడీ కార్పొరేట్ లేదా వ్యక్తికి రుణానికి సంబంధించి ఏదేని గ్యారంటీ ఇవ్వటకు లేదా సెక్యూరిటీ ఏర్పాటుకు

ఎంసిఏ సర్క్యులర్స్ అవసరాలకు అనుగుణంగా, పోస్టల్ బ్యాలెట్ ఫారాలు మరియు ఫ్రీ-పెయిడ్ బిజినెస్ ఎన్‌వలప్‌లతోసహా పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క హార్డు కాపీని ఈ పోస్టల్ బ్యాలెట్ కోసం సభ్యులకు పంపబడదు.

సభ్యులు గమనించాల్సిందేమనగా పోస్టల్ బ్యాలెట్ నోటీసును కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.suryavanshi.com పై, బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com మరియు ఆర్‌టిఎ వెబ్‌సైట్: www.kfintech.com పై అందుబాటులో ఉన్నాయి.

శుక్రవారం, 10 జూన్, 2022 కటాఫ్ తేది నాటికి సభ్యుల రిజిస్టర్‌లో పేర్లు కనిపిస్తున్న అట్టి సభ్యులు, ఈ నోటీసులో పేర్కొనబడిన తీర్మానాలపై ఓటువేయుటకు అధికారం ఉంటుంది.

కంపెనీ దీని సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని కల్పించుటకు కెఫిన్ టెక్నాలొజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (కెఫిన్‌టెక్) యొక్క సేవలను నియమించింది. రిమోట్ ఇ-ఓటింగ్ వసతికి లింక్: https://evoting.kfintech.com వద్ద అందుబాటులో ఉంది మరియు ఆదివారం, 22 జూన్, 2022న ఉ.09.00 గం.లకు ప్రారంభమగును మరియు గురువారం, 21 జూలై, 2022న సా.5.00గం.లకు ముగియును. ఆ తరువాత ఓటింగ్ కొరకు కెఫిన్‌టెక్ ద్వారా ఇ-ఓటింగ్ మాడ్యూల్ డిసబుల్ చేయబడును.

పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితాలు 23 జూలై, 2022న లేదా ముందుగా ప్రకటించబడతాయి. ప్రస్క్రుటినైజర్ యొక్క రిపోర్టుతోసహా సరళ ఫలితాలు బిఎస్ఇకి తెలియజేయబడును మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suryavanshi.com పై, కెఫిన్ టెక్నాలొజీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: www.evoting.kfintech.com పై కూడా అప్‌లోడ్ చేయబడును.

ఏవేని విచారణల విషయంలో, సభ్యులు వాటిని einward.ris@kfintech.com కు ఇమెయిల్ ద్వారా తెలియజేయవచ్చును

బోర్డు ఉత్తర్వుల మేరకు
Suryavanshi Spinning Mills Limited
రాజేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
తేది: 21-06-2022
ప్రదేశం: సికింద్రాబాద్

కెనరా బ్యాంక్ Canara Bank
Title/s: Syndicate
బ్రాంచ్: అర్‌టిసి రోడ్ సికింద్రాబాద్
రాజీవ్‌గాంధీ టాంబర్స్ 1వ అంతస్తు, సికింద్రాబాద్, తెలంగాణ – 500003 - 8332968412,040-23438660(D), 23438655(G),Email:cb0617@canarabank.co.in

లాకర్లు మళ్లలగొట్టేందుకు ప్రకటన

ఇందుమూలంగా మా అర్‌టిసి రోడ్ సికింద్రాబాద్ రోడ్-(డిపి కోడ్: 0617) బ్రాంచ్, అర్‌టిసి రోడ్, సికింద్రాబాద్ యొక్క లాకర్ హోల్డర్‌దారులకు తెలియజేయునది ఏమనగా దిగువ లాకర్ ఖాతాలకు సంబంధించి మరియు మా వివిధ నోటీసులు మరియు డిమాండ్లు చేసినప్పటికీ వారి లాకర్లుగా నిర్ణీత లాకర్ అద్దెను చెల్లించుటలో అశ్రద్ధచేసి మరియు విఫలం చెందియున్నారు. లాకర్ హోల్డర్‌చే అంగీకరించిన నియమ నిబంధనల ప్రకారం, అద్దెను చెల్లించని విషయంలో సదరు లాకర్లును మళలగొట్టి తెరవవలసి స్వేచ్ఛ బ్యాంకుకు ఉంటుంది. దాని ప్రకారం, హామీదారీనను అందించడం ద్వారా 30-06-2022న సదరు లాకర్ మళలగొట్టి తెరుచుటకు ప్రతిపాదించబడింది మరియు సంబంధిత లాకర్ హోల్డర్‌దారులకు మరియు ఇప్పటికీమనగా గడువు తేదికి మందుగానే బ్రాంచ్‌లో సంప్రదించి మరియు వేలంను నిరోధించుటకు బకాయిలను సెటిల్ చేసుకోగలరు. మళలగొట్టి తెరవవలసి అయితే వారిచే అద్దెదారులు భరించాలి మరియు అద్దె బకాయిలు/ ఇతర చార్జీలతోసహా వారి రికవరీ కొరకు చట్టపరమైన చర్యను చేపట్టుటకు బ్యాంకుకు అధికారం ఉంటుంది.

క్ర.సం.	లాకర్ నెం.	నుండి బకాయి	లాకర్ అద్దెదారుల పేరు చిరునామా
1	336 SMALL	08-02-2016 (నిర్వహణ లేదు)	సుజాత సుబ్రమణ్యం చిరునామా: ఫ్లాట్ నెం.506 ఏ1 బ్లాక్ ఆర్ టి టవర్స్ మయూరి మార్క్ బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500048
2	203 SMALL	19-12-2016 (నిర్వహణ లేదు)	ఎం.రాంచందర్ తండ్రి ఎం.లక్ష్యయ్య చిరునామా: ఇ.నెం.8-1-50/9, సెందరిపుస్త్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500001

తేది: